## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు : 8 వెల : 2.00


# మాదకద్రవ్య రహిత తెలంగాణను నిర్మించుకుందాం : సీఎం రేవంత్ రెడ్డి




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 26,** మనవార్త.ఒకనాటి ఉద్యమాల గడ్డ తెలంగాణ మాదక ద్రవ్యాల మహమ్మారికి అడ్డాగా మారకూడదన్న లక్ష్యంతో ఇకనుంచి రాష్ట్రంలో ఒక మొక్క గంజాయి మెలిచినా ఇట్టే కనిపెట్టే ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్సమెంట్ (ఈగల్) ను ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రపంచంతో పోటీ పడే ఒక ఆరోగ్యకరమైన, మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించుకోవడంలో ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం పురస్కరించుకుని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో, తెలంగాణ వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్తంగా శిల్పకళా వేదిక ప్రాంగణంలో డ్రగ్స్ నియంత్రణపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణలో ఒకనాడు ఉద్యమాలకు వేదికలైన కాలేజీలు, యూనివర్సిటీలు గంజాయి, మాదక ద్రవ్యాలకు వేదిక అయితే అది అందరికీ అవమానం. యువకులు డ్రగ్స్ బారిన పడి బలవుతున్నారు. డ్రగ్స్ నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. పాఠశాల, కాలేజీల్లో ఎక్కడైనా సరే దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే తెలియజేయండి.తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో విద్యార్థులను స్కూళ్లు, కాలేజీల్లో చేర్పిస్తుంటే, కేవలం చదువు చెబితే చాలన్నట్టు యాజమాన్యాలు, అధ్యాపకులు భావించడం సరికాదు. వాటిని నియంత్రించడంలో యాజమాన్యాలకు కూడా బాధ్యత ఉంటుంది. కాలేజీల్లో డ్రగ్స్ ఆనవాళ్లు దొరికితే ఇక నుంచి వాటి యాజమాన్యాల పైన కూడా కేసులు నమోదు చేయండి. యాజమాన్యాలు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థుల నడవడికను కూడా గమనించాల్సి ఉంటుంది. డ్రగ్స్ నియంత్రణపై పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలతో నార్కోటిక్స్ బ్యూరో ఒక సమావేశం నిర్వహించాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో 68 శాతం యువత ఉంది. ఐటీతో సహా అన్ని రంగాల్లో దేశం ముందుకు వెళుతుంటే దెబ్బతీయడానికి, దేశాన్ని నిర్వీర్యం చేయడానికి ఇలాంటి డ్రగ్స్ మహమ్మారితో యువతను బలిగొనే కుట్రలు జరుగుతున్నాయి. దేశ రక్షణలో ముందు వరుసలో నిలుచున్న పంజాబ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ భారిన పడి యువత నిర్వీర్యమైపోతోంది. డ్రగ్స్‌తో ఎవరైనా తెలంగాణలో కాలు పెట్టాలంటే వందసార్లు ఆలోచించాలి. ఒక గడ్డి పరకైనా రాష్ట్రంలో అడుగుపెట్టినా వెన్ను విరుస్తాం. ఐటీ హబ్‌గా, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనమంతా విఫలమైనట్టే. యువతను సరైన దిశగా నడిపించాల్సిన అవసరం ఉంది. యువతను సరైన దిశలో నడిపించాలన్న ఉద్దేశంతోనే క్రీడా పాలసీని తెచ్చాం. నైపుణ్యాలను మెరుగుపరచడానికి స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. రేపటి రోజున ఎవరైనా క్రీడల్లో శిక్షణ తీసుకోవాలంటే తెలంగాణ వెళ్లాలన్న పరిస్థితి రావాలి. తెలంగాణను ఒక స్పోర్ట్స్ హబ్‌గా మార్చడానికి దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లోని యూనివర్సిటీలతో ఒప్పందాలు చేసుకున్నాం. ప్రపంచంతో పోటీ పడే శక్తి, యుక్తి దేశంలో ఉంది. తెలంగాణలోని 1కోటి 50 లక్షల ఎకరాల్లో ఒక్క గంజాయి మొక్క మొలవొద్దు. ఒక్క గంజాయి మొక్క మొలిచినా ఈగల్ (గద్ద) ఇట్టే పట్టేస్తుంది. ఈ గద్ద ఈరోజు నుంచే పనిచేస్తుంది" అని ముఖ్యమంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సినీనటులు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, హోం సెక్రెటరీ రవి గుప్తా, తెలంగాణ డీజీపీ జితేందర్, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యాతో పాటు అధికారులు, యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో సహా కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ మాదక ద్రవ్యాల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేశారు.

# ద్విచక్రవాహనాలకు కూడా టోల్ ఫీజు వసూలుపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి



జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు కూడా టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించిదంటూ వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.జులై 15 నుంచే అమల్లోకి తీసుకురానున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టంచేశారు. టూవీలర్లకు టోల్ వసూలు చేసే ఉద్దేశమేదీ లేదని పేర్కొన్నారు. కొన్ని మీడియా సంస్థలు ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధించడం గురించి తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని తప్పుబట్టారు. టోల్ పన్నుపై పూర్తి మినహాయింపు కొనసాగుతుందని చెప్పారు. వాస్తవాలు తెలీకుండా తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఏఐ కూడా ఇదే తరహా ప్రకటన విడుదల చేసింది. టోల్ ఫీజు ప్రతిపాదనేదీ లేదని స్పష్టంచేసింది.

# వేములవాడ పట్టణం టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడానికి కృషి



**-దుకాణాలు కోల్పోతున్న వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆలోచనలు చేస్తుంది...**

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్...**

**వేములవాడ జూన్ 26 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని 13,14,15,16 వార్డుల్లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు మరియు సీసీ కల్వర్టుల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామని తెలిపారు.. వేములవాడ పట్టణంలో 34 కుల సంఘ భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని బహుశా వేములవాడ పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున కుల సంఘాలకు నిధులు ఎవరు కూడా ఇవ్వలేదని తెలిపారు.. సంతోష్ నగర్ లో మహిళలు బతుకమ్మ తెప్ప నిర్మాణం చేపట్టవాల్సిందిగా కోరగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు..గతంలో మంచినీటి సరఫరా కోసం ఇదే కాలనీలో 15 కోట్లతో మంచి నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయ అభివృద్ధి రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.. రోడ్డు వెడల్పులో కొంత మందికి ఇబ్బంది కలుగుతుందని దాని పట్ల బాధ ఉందని అన్నారు.. రోడ్డు వెడల్పు ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న కార్యక్రమం కాబట్టి నిర్వాసితులతో మాట్లాడి ముందుకూ పోవడం జరిగిందన్నారు.. దుకాణాలు కోల్పోతున్న వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆలోచనలు చేస్తుందనీ పేర్కొన్నారు.. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధికి 76 కోట్లతో టెండర్ కానున్నట్లు తెలిపారు.. పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు.. రాబోవు రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన మీ మద్దతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అందజేయాలని పిలుపునిచ్చారు.. అందరి ఆలోచనలకు అనుగుణంగా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు..


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


# వృద్ధాశ్రమంలో ఉండలేక వృద్ధ దంపతుల ఆత్మహత్య...




బెంగళూరులోని తలఘట్టపురలోని కమలమ్మ రామకృష్ణప్ప వృద్ధాశ్రమంలో వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతులను ఆర్ కృష్ణమూర్తి (81),కె రాధ (74)గా పోలీసులు గుర్తించారు. తమిళనాడులోని మధురైకి చెందిన వీరికి కుమారుడు విజయ్ ఉన్నాడు. విజయ్ బెంగుళూరులో ఒక టెక్ కంపెనీ డైరెక్టర్?గా పని చేస్తున్నాడు. ఫ్యామిలీతో కలిసి బెంగుళూరు సిటీలో నివసిస్తున్నాడు విజయ్. అయితే, విజయ్ భార్యకు అతడి తల్లిదండ్రులకు మధ్య విభేదాలు తలెత్తాయి.దీంతో పేరెంట్స్?ను ఓల్డ్?ఏజ్ హోమ్?లో పంపించాడు. వృద్ధాశ్రమంలో ఉండలేక ఇటు కనిపెంచిన కొడుకు దగ్గర ఉండలేక.. మరోవైపు కొడుకు భార్యతో గొడవలు.. ఇవన్నింటితో విగిసిపోయిన ఆ వృద్ధ దంపతులు ఇక చావే శరణమనుకున్నారు. వెంటనే వృద్ధాశ్రమంలోనే ఫ్యాన్?కు ఉరి వేసుకుని దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇప్పటి వరకు ఒకరికొకరు తోడుగా ఉన్న వీరు.. మరణంలో ఇద్దరి కలిసే చనిపోయారు.ఒకే ఫ్యాన్?కు ఒకే తాడుతో ఉరి వేసుకుని ప్రాణాలు విడిచారు. గమనించిన వృద్ధాశ్రమ నిర్వహకులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.తల్లిదండ్రులతో తనకు విభేదాలు ఉన్నాయని.. తన భార్యతో కూడా వారు గొడవ పడేవారని విజయ్ పోలీసులకు చెప్పాడు. 2021లో బ్యాటరాయణపురలోని ఒక వృద్ధాశ్రమానికి వెళ్లారు. 2023లో తిరిగి ఇంటికి వచ్చారు. మళ్ళీ విభేదాలు రావడంతో2025, మే 18న వారిని వృద్ధాశ్రమానికి పంపించానని తెలిపాడు విజయ్. లక్షల రూపాలు సంపాదిస్తూ కనిపెంచిన తల్లిదండ్రులను చివరి దశలో ఆప్యాయంగా చూసుకోవాల్సింది పోయి వారిని వృద్ధశ్రమానికి తరలించి ఆత్మహత్యకు పాల్పడేలా చేసిన విజయ్?పై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

# లోన్ యాప్స్‌కు మరో యువకుడు బలి...




ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్నాయి. కొందరు కేటుగాళ్లు ఆన్‌లైన్ గేమ్స్ పేరుతో బెట్టింగ్ యాప్స్‌ను క్రియేట్ చేసి వాటి సెలబ్రెటీస్‌లో ప్రమోట్ చేసి ప్రజల్లోకి వదులుతున్నారు. వాటితో ఈజీగా డబ్బు సంపాధించుకోవచ్చు అనకున్న అమాయక జనాలు పెట్టుబడులు పెట్టి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే కరీంనగర్ జిల్లాలో వెలుగు చూసింది.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థుల ర్యాలీని ప్రారంభించిన ఎస్సై సందీప్



**కొడిమ్యాల:జూన్ 26 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల అంగడి చౌరస్తాలో మానవహారం, యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞలో పాల్గొన్న ఎంఈఓ, ఎస్సైలు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాల ముగింపు కార్యక్రమం లో భాగంగా గురువారం ఉదయం 10 గంటలకు విద్యార్థుల ర్యాలీని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కొడిమ్యాల ఎస్ఐ సౌదం సందీప్ జెండా ఊపి ప్రారంభించారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ కొడిమ్యాల బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కళాశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టుకొని డ్రగ్స్ వాడొద్దంటూ నినదించారు. పురవీధుల గుండా ర్యాలీ పోలీసు శాఖ,విద్యాశాఖల సంయుక్త నిర్వహణలో చేపట్టారు ఈ సందర్భంగా కొడిమ్యాల అంబేద్కర్ చౌరస్తా నుండి అంగడి బజార్ చౌరస్తా వరకు ర్యాలీగా చేరుకొని అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు, పోలీసు సిబ్బంది డ్రగ్స్ వాడమని వీటిని నిర్మూలించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## డొడ్డి అల్వాల్ సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమం



**మల్కాజిగిరి జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని డొడ్డి అల్వాల్ సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. 133వ డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ ప్రత్యేక అతిథిగా హాజరై, విద్యార్థులకు క్రికెట్ కిట్‌లు, వాలీబాల్, ఫుట్‌బాల్, క్యారమ్ బోర్డులు, షటిల్ బ్యాడ్మింటన్ సామాగ్రి లాంటి వివిధ క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,"విద్యతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆరోగ్యంగా ఎదగాలంటే ఆటలు చాలా అవసరం. మన ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని మా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొనగా,స్థానిక బిఆర్ఎస్ నాయకులు శంకర్, శ్రీనివాస్, ప్రభాకర్, మోసిన్, రాజు, జనార్ధన్, అనిల్ కిషోర్ గౌడ్ తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదేండ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూసాం...



**–ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రెస్ మీట్...**

**శంకరపట్నం: జూన్ 26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో మా ఆశలు నెరవేరాయని 27 గ్రామాలకు చెందిన సుమారు 100 మంది లబ్ధిదారులు విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 27 గ్రామాలకు చెందిన కొంతమంది లబ్ధిదారులు కేశవపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పదేళ్లుగా డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను వేడుకుంటే ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని ముక్తకంఠంతో లబ్ధిదారులు పేర్కొన్నారు. విలాసవంతమైన భవనాలు కట్టుకున్న రసమయి బాలకిషన్ మాలాంటి పేదవారికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా కట్టివ్వలేదని మండిపడ్డారు. గోసి గొంగడితో గ్రామాలకు వస్తే ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు సేవ చేయకుండా వందల కోట్ల ఆస్తులు సంపాదించుకున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేదల గురించి ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని గిట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,సబ్సిడీ గ్యాస్,సన్న బియ్యం,ఇప్పుడు మాలాంటి పూరీ గుడిసెల్లో నివసిస్తున్న మాకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే నిర్మించుకుంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు నయా పైసా ఇవ్వలేదని స్పష్టం చేశారు. పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రసమయి బాలకిషన్ ఎంతమంది దగ్గర డబ్బులు తీసుకున్నారో చెప్పాలని వ్యంగ్యంగా విమర్శలు చేశారు. పదేళ్లు ఒక్క ఇల్లు మంజూరు చేయని రసమయి బాలకిషన్ ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీలలో ప్రథమ స్థానంలో వాణి నికేతన్ విద్యార్థిని..




**ఇల్లంతకుంట జూన్ 26 (మన వార్త ప్రతినిధి):**

మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో గోకులకొండ హారిక ప్రథమ స్థానంలో నిలిచింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన హారిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ చేతుల మీదుగా అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా హారిక కు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్,పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనిధి మేడమ్ లతోపాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మా సంతోషి కాలనీ వాసులతో సమావేశం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్,మా సంతోషి కాలనీ ఫేజ్–1లో కొత్తగా నియమితులైన కాలనీ అధ్యక్షులు ప్రసాద్ ఆహ్వానంతో కాలనీవాసుల పాదయాత్రలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం పాదయాత్రలో భాగంగా కాలనీలోని పార్కులు, డ్రైనేజ్ లైన్లు,రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆట స్థలాలు,వీధి లైటింగ్, సాధారణ నిర్వహణ తదితర పౌర సదుపాయాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు మేనేజర్ సుజయ్ ఎంజినీరింగ్ శాఖ ఎఈ రావలి,ఎస్ఎస్ శానిటేషన్ విభాగం, ఇతర మునిసిపల్ అధికారులతో పాటు కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజ్గిరి కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ తో కలిసి వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, సైనికపురి, డివిజన్ కి చెందిన చీఫ్ జనరల్ మేనేజర్ ని కలుసుకొని, ఇప్పటికే మంజూరైన 12 పనులకు టెండర్లు వెంటనే పిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన సీజీఎం తక్షణ చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీవాసులకు అన్ని విధాలా సహాయం అందిస్తానని, సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు అని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు.

## కౌకూర్ హరిజన్ బస్తికి డ్రైనేజ్ లైన్ ఏర్పాటు కోసం వాటర్ వర్క్స్ అధికారులను కలిసిన బీఆర్ఎస్ నేతలు..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు,కౌకూర్ హరిజన్ బస్తిలో డ్రైనేజ్ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ జీఎం ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు, బంగారు మైసమ్మ గుడి నుండి ఉప్పలమ్మ గుడి వరకు డ్రైనేజ్ లైన్ వేసే పనులకు సంబంధించి అధికారికంగా అప్లికేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌకూర్ బీఆర్ఎస్ టీమ్ సభ్యులు బండారి లక్ష్మణ్ యాదవ్, రాజన్ రాజు, తిరుపతి రావు, మల్లేష్ యాదవ్, సతీష్ కుమార్, సందీప్ రెడ్డి, విటల్, కృష్ణ, మనోజ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ప్రాంత ప్రజలకు కలిగిన ఇబ్బందులను అధిగమించి శుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు త్వరలోనే డ్రైనేజ్ పనులు ప్రారంభించనున్నట్టు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ మొదటి లక్ష్యమని స్పష్టంగా పేర్కొన్నారు.

## డీఈఓ తీరుపై ఏఐవైఎఫ్ ఆగ్రహం అక్రమ అనుమతులపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్..



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తూ విద్యాశాఖ నిబంధనలను విస్మరిస్తున్న మేడ్చల్ జిల్లా డీఈఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో రీజనల్ అడిషనల్ డైరెక్టర్ (ఆర్జేడీ) బి. అనసూయ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ. "కాప్రా మండలం, కుషాయిగూడ లోని సెయింట్ ఆన్స్ పాఠశాల పేరులో అవకతవకలు ఉన్నాయని, సీబీఎస్ఈ అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటూ నిబంధనలు ఉల్లంఘించారని స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికే నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, డీఈఓ తీరును చూస్తే కేవలం ఒక గేట్‌కు తాళం వేసి 'సీజ్' చేసినట్టు రూపం, కానీ మరొక గేట్ గుండా యధావిధిగా పాఠశాల కార్యకలాపాలు కొనసాగడంపై తీవ్ర అనుమానాలు కలుగుతున్నాయి," అని వ్యాఖ్యానించారు. డీఈఓ వ్యవహారం ఏకపక్షంగా ఉండటమే కాక, ఇది స్పష్టమైన అధికార దుర్వినియోగమని ఆరోపించారు. "ఎవరిని మెప్పించేందుకు ఈ తాత్కాలిక చర్యలు తీసుకున్నారో బహిర్గతం చేయాలి. మేడ్చల్ జిల్లాలో అనేక పాఠశాలలు అక్రమంగా నడుస్తున్నా,వారిపై చర్యలు లేవు. డీఈఓ, మండల విద్యాశాఖ అధికారులపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి," అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అధికులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల కోసం పని చేయడాన్ని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఇది విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలుగాఅభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, సాయిలు, అక్షర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్ సన్మానం – అఫ్జల్ ఖాన్ సేవలను కొనియాడిన నేతలు..



**మేడ్చల్ జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అఫ్జల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన స్వగృహంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు మహ్మద్ అఫ్జల్ ఖాన్ కు మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ ను అఫ్జల్ ఖాన్ తన నివాసంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అఫ్జల్ ఖాన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ప్రజలకు మత, కుల, వర్గభేదాలు లేకుండా సహాయం చేయాలనే అఫ్జల్ దృక్పథం నిజమైన ప్రజాసేవకుడిగా నిలబెడుతుందన్నారు. అఫ్జల్ ఖాన్ విలేకరులతో మాట్లాడుతూ, "తాను రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవకు కట్టుబడి ఉన్నాను. ఈ కార్యక్రమాలకు ఎలాంటి పార్టీల పరంగా విభేదాలు చూపకుండా నన్ను అండగా నిలిచిన మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను," అని పేర్కొన్నారు.

## లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమే...



**–మాజీ జడ్పీటీసి: బత్తిని శ్రీనివాస్ గౌడ్ సవాల్...**

**శంకరపట్నం:జూన్26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలో 615 మంది నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని,ఒకరి వద్ద డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని శంకరపట్నం మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపణ రుజువు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా గురువారం శంకరపట్నం మండలంలోని 27 గ్రామాలకు చెందిన సుమారు 100 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న రసమయి బాలకిషన్ ఏ గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మండలంలోని 27 గ్రామాలకు 615 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఎవరన్నా కాంగ్రెస్ నాయకులు మీ వద్ద డబ్బులు తీసుకున్నారా అని విలేకరుల సమావేశంలో పాల్గొన్న లబ్ధిదారులను అడిగారు. కాగా తాము నయా పైసా ఇవ్వలేదని ముక్తకంఠంతో లబ్ధిదారులు పేర్కొన్నారు. దీంతో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్ద కాంగ్రెస్ నాయకులు డబ్బులు తీసుకున్నట్లు రసమయి బాలకిషన్ నిరూపిస్తే లబ్ధిదారుల చెప్పులను మెడలో వేసుకుంటామని లేకుంటే రసమయి బాలకిషన్ వేసుకుంటావా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కొత్తగట్టు ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,మండల మహిళా అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, నాయకులు కీసరి సంపత్,హిస్సామొద్దీన్,గొడిశాల ప్రవీణ్,రాయిని రమేష్,గాజుల మహేష్,అమీర్, ప్రశాంత్,శ్రావణ్,గుర్రం వీరయ్య,ఎండి అయాన్,శ్రీకాంత్,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్పల్లి జోనల్ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**కూకట్పల్లి జూన్ 26 మన వార్త ప్రతినిధి**

కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కలిసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నిధులు కావాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లో సమస్యలపై పరిష్కారమే ధ్యేయంగా స్థానిక కార్పొరేటర్లు తో కలిసి గత నెల రోజులుగా నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్లతో కలిసి పాదయాత్ర చేశారు..దానిలో ప్రధానంగా కాలనీలలోని సమస్యలను.. మంచినీటి సమస్యలను స్థానికులను అసోసియేషన్ సభ్యులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతి డివిజన్లో రోడ్ల, డ్రైనేజీ సమస్యలు మంచినీటి సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు వినతి పత్రం అందచేశారు. కూకట్ పల్లి సర్కిల్ రూ.1059 .30 లక్షల నిధులు మూసాపేట్ సర్కిల్ రూ.3490 . 50 లక్షల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు.

## ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి

**– గద్దర్ అభిమానుల సంఘం డిమాండ్..**

**మల్కాజిగిరి జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** ఆల్వాల్ మల్కాజిగిరి పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలలు మరియు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై భారీస్థాయిలో ఆర్థిక భారం మోపుతున్నాయని, వారు వసూలు చేస్తున్న అత్యధిక ఫీజులను వెంటనే అరికట్టాలని గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, జజ్జనక కళా మండలి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం ఫ్రంట్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెడరేషన్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు గళమెత్తాయి. ఈ అంశంపై మల్కాజిగిరి నియోజకవర్గంలో నిర్వహించిన ఒక గెట్ టు గెదర్ సమావేశంలో గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సి.యల్. యాదగిరి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయి. ఒక్కో విద్యార్థిపై లక్షల రూపాయల ఫీజులు విధిస్తూ, పుస్తకాలు, యూనిఫామ్‌లు, షూలు, బ్యాడ్జ్‌లు వంటి వాటిని కూడ తమే వేసే ధరకు కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడం అన్యాయమైంది. ఇది పూర్తిగా నిర్బంధ వ్యాపార విధానం," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, పెంచిన ఫీజులను రద్దు చేయించాలని,ప్రతి విద్యార్థికి న్యాయమైన, సరసమైన రీతిలో విద్యను అందేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలలోని వినియోగ వస్తువులపై తల్లిదండ్రులకి ఎంపిక స్వేచ్ఛ కల్పించాలని,నిర్దేశిత ఫీజులపై నిబంధనలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై పక్షపాతిలేని దర్యాప్తు జరిపి, విద్యను లాభాపేక్షల వ్యాపారంగా మార్చిన సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని అన్ని సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.విద్యను హక్కుగా భావించి, అందరికీ అందుబాటులోకి తేవాలంటే ఇలాంటి దోపిడీ ధోరణులను అరికట్టడం అవసరం అని సిఎల్. యాదగిరి అన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ...



**శంకరపట్నం:జూన్ 26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకొని డ్రగ్స్ వాడొద్దంటూ నినదించారు.పోలీసు శాఖ,విద్యాశాఖ,యువజన కాంగ్రెస్ సంయుక్త నిర్వహణలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ హాజరై మాట్లాడారు.మత్తు పదార్థాలు యువత జీవితాన్ని మరియు వారి కుటుంబాన్ని నాశనం చేస్తున్నాయని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ కు గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా మండల ప్రజలు 100కు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ ర్యాలీలో మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్,మాజీ అధ్యక్షుడు ఎండి హిస్సామోద్దీన్,మండల కార్యదర్శి గండికోట రవి,మండల నాయకులు నూనె శ్రీకాంత్,ఎండి ఆదిల్,ఎండి అయాన్,కృష్ణ కాంత్,కనకం మహేష్,చల్లా రాజ్ కుమార్,ప్రవీణ్,ప్రదీప్,విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు...




**– తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్...**

**– చిన్న శంకరంపేట... జూన్ 26(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాల్లో భాగంగా నేడు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులచే మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న ర్యాలీకి డిఎస్పి నరేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల ఆరోగ్యపరంగా కలిగే నష్టాలను ఆయన విద్యార్థులకు సూచించారు, ఈ సందర్భంగా డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం పెరిగిపోతుందని దానిని అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు, మాదక ద్రవ్యాల వ్యసనంలో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత మత్తుకు బానిసలు కాకూడదని తమ జీవితాలను చిన్నపిన్నం చేసుకోకూడదని, ఆయన సూచించారు, మాదకద్రవ్యాల వాడకానికి యువత దూరంగా ఉండాలని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

## మల్కాజిగిరి మహంకాళి అమ్మవారి దేవాలయంలో బోనాల సమన్వయ సమావేశం నిర్వహణ. కార్పొరేటర్ శ్రావణ్



**మల్కాజిగిరి జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** ఓల్డ్ మల్కాజిగిరి లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం వద్ద కార్పొరేటర్ శ్రవణ్ అద్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, ప్రతీ ఏడాదిలానే ఈసారి కూడా బోనాల పండుగను ఘనంగా, భద్రతా చర్యలతో కూడిన విధంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ముఖ్యంగా పూర్తి స్థాయి శానిటైజేషన్ ఏర్పాటు చేయాలని,బోనాల జాతర మార్గంలో లైటింగ్ వ్యవస్థమెరుగుపరచాలి,చెట్ల కొమ్మల కత్తిరింపు పూర్తిచేయాలి,ఎంతోమలజీ స్ప్రే తప్పనిసరిగా చేయాలనిసూచించారు.ఇంతేకాక, వాటర్ వర్క్స్ శాఖపై మండిపడుతూ, మోరుల నుంచి చెత్త (సిల్ట్)తొలగించకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, వెంటనే మోరులను శుభ్రం చేయాలని స్పష్టంగా తెలిపారు.ఇంజినీరింగ్ శాఖకు సూచిస్తూ, మల్కాజిగిరిలో రోడ్లపై ఉన్న గుంతలను వెంటనే మరమ్మతులు చేయాలని, కొత్త రోడ్లు చేపట్టాలని అన్నారు. అలాగే కరెంట్ శాఖ అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజు, సీఐ రవి, ఎఈ నవీన్, ఎఈ వెంకటేష్, ఎఈ (ఎలక్ట్రికల్) గోపాల్, ఏఎంఓహెచ్ మంజుల, వనజ, గిరి, నజీర్, గ్రామ పెద్దలు, టెంపుల్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాధాకృష్ణ బాలాజీ దేవాలయ భూమిని కాపాడాలి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మచ్చ బొల్లారం పరిధిలో ఉన్న శ్రీ రాధాకృష్ణ బాలాజీ దేవాలయం భూమిని కాపాడాలని కోరుతూ, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ప్రస్తుతం సర్వే నంబర్ 91లో ఉన్న ఒక ఎకరం 10 గుంటల విలువైన దేవస్థాన భూమిని ఓ ఎన్జీవో సంస్థకు 33 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వాలనే ప్రతిపాదనపై ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విలువైన భూమి దేవాలయ అవసరాల కోసం భవిష్యత్తులో ఉపయోగపడేలా కాపాడాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి వచ్చే ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా అధిక నిధులు కేటాయించాలంటూ, అలాగే కొత్తగా ఏర్పడుతున్న దేవాలయాలకు కూడా నిధుల అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. ప్రత్యేకంగా, భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రధాన దేవాలయాలకు రంగం, పోతురాజుల వాయిద్య ప్రదర్శనలు నిర్వహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి ని ఎమ్మెల్యే కోరారు.ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి ఎమ్మెల్యే అభ్యర్థనలకు సానుకూలంగా స్పందిస్తూ,సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, సురేందర్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, రాజు, అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండలో బోనం సమర్పించిన ఎంపీ ఈటల రాజేందర్ మన సంస్కృతి, సంప్రదాయాల పండుగకు ఘననమస్కారం..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఆషాఢ మాసం ప్రారంభంతో ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా గోల్కొండలోని శ్రీ జగదాంబిక దేవాలయంలో నిర్వహించిన తొలి బోనం సమర్పణ మహోత్సవంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ,"తెలంగాణ సాంస్కృతిక విభవానికి, భక్తిశ్రద్ధలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుంది. గోల్కొండ బోనంతో ఆషాఢ మాస బోనాల పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఊరేగింపుతో మొదలయ్యే ఈ మహోత్సవం హైదరాబాద్ నగరానికే కాకుండా తెలంగాణ మొత్తం పండుగ శోభను ప్రసరింపజేస్తుంది," అని పేర్కొన్నారు.లష్కర్ బోనాల పేరుతో హైదరాబాద్ నగరంలో ప్రారంభమైన ఈ పండుగ, ఇప్పుడు ప్రతి గ్రామానికి, ప్రతి బస్తీకి వ్యాపించి, ప్రతి ఇంటిలో అమ్మవారికి బోనాలు సమర్పించే సంప్రదాయం కొనసాగుతుందన్నారు. "తల్లి మన కుటుంబాలను, రాష్ట్రాన్ని, వ్యవసాయాన్ని కాపాడాలని మన భక్తితో ఈ పండుగను జరుపుకుంటున్నాం" అని ఈటల రాజేందర్ వివరించారు.అలాగే బోనాల పర్వదినాన్ని శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగాజరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులకు పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతూ,రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలయి జీవితాలను నాశనం చేసుకోవద్దు...





**–ఎస్సై అహ్మద్ మోహి ఉద్దీన్...**

**నార్సింగ్ జూన్ 26 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉండి, భవిష్యత్తు ను బంగారు మయంగా తీర్చిదిద్దు కోవాలని స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాల పై పోలీసులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులతో పుర వీధులలో భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అవగాహనా ర్యాలీ లో భాగంగా విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని ప్రమాణం చేశారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని ఆయన సూచించారు,ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ మాట్లాడుతూ అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని పిలుపు నిచ్చారు. నేటి యువత భావి భారత పౌరులని, వీరు డ్రగ్స్ పట్ల ఆకర్షితులు అయితే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. యువత డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన పెంచుకొని, వాటికి దూరంగా ఉండాలని, డ్రగ్స్, గంజాయి మొదలగు వాటి తో పాటు గుట్కా, సిగరెట్ వంటి చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం చాలా అవసరం అని తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరు కోవాలి అన్న ఆశలతో ఎన్నో కష్టాలు ఓర్చుకుని పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని తెలుపుతూ ఆ సౌకర్యాలను దుర్వినియోగం చేసుకోవద్దని పేర్కొన్నారు. చెడు అలవాట్ల కు గురైతే తల్లిదండ్రులు పడ్డ కష్టాలు వృధా అవుతాయని, వారి హృదయాలు బాధ పడతాయన్న విషయాన్ని గుర్తుంచు కొని యువత జీవితంలో ముందుకు సాగాలని ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రత్నం గౌడ్, స్టేషన్ సిబ్బంది స్వామి, రమేష్, తిరుపతి, లావణ్య కళాశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లో "ఇంటి యజమాని పేరు" గల్లంతు



**–పోలీసులకు కూడా పిర్యాదు చేసిన బాధితుడు...**

**జగిత్యాల జిల్లా :జూన్ 26 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ రికార్డుల ఆన్ లైన్ లో ఇంటి యజమాని పేరు గల్లంతు అయ్యింది. బాధితుడు చుక్క గంగారెడ్డి గురువారం విలేఖరులకు తెలిపిన కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బుగ్గారం గ్రామ పంచాయతీ పరిధిలో 9–14/8/3 నంబర్ గల ఇల్లు భార్య భర్తల ఇద్దరి పేరున ఉమ్మడి ఆస్థిగా కలదు. తన కుమార్తె వివాహం కోసం ఆ ఇంటి పై ఋణం తీసుకునేందుకు ఇద్దరి పేర్లతో అప్పటి పంచాయతీ కార్యదర్శి నరేందర్ 2023 లోఓనర్షిప్ సర్టిఫికెట్ కూడా జారీ చేశారు. బ్యాంక్ లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా ఆన్ లైన్ లో కేవలం తన భార్య పేరు ఒక్కటి మాత్రమే ఉండి తన పేరు గల్లంతు అయింది. దీనితో బ్యాంకు అధికారులతో పాటు బాధితుడు చుక్క గంగారెడ్డి అవాక్కయ్యారు. తనకు బ్యాంక్ లోన్ రాకుండా పోవడమే కాకుండా కుమార్తె వివాహం కూడా ఆగిపోయే పరిస్థితి ఏర్పడ్డది. బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగాన్ని బయటకు తీసి ఉన్నతాధికారులకు, న్యాయస్థానాలకు పిర్యాదులు చేసినందులకే కుట్రతో తన పేరు తొలగించారని చుక్క గంగారెడ్డి విలేఖరులతో ఆరోపించారు. స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కైన అప్పటి పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఉద్దేశ్య పూర్వకంగానే తన ఇంటి నంబర్ పై ఆన్ లైన్ రికార్డులలో తన పేరు తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.లేని పక్షంలో న్యాయస్థానాలను కూడా ఆశ్రయించి ఇలాంటి కుట్రలు మరెక్కడా జరుగకుండా నిందితులకు సరైన కఠిన శిక్ష పడే విధంగా పోరాటం చేస్తూ...తనకు జరిగిన అన్యాయం పై, నష్టంపై ధర్మ యుద్ధం కూడా చేస్తానని పేర్కొన్నారు.

## తిమ్మాపూర్ లో ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణానికి భూమి పూజ



**–ఎమ్మార్పీఎస్ రూరల్ మండల అధ్యక్షుడు దానరి నతీష్ మాదిగ...**

**–లిఎమ్మార్పీఎస్ నేత నక్కసతీష్ మాదిగ...**

**జగిత్యాల జిల్లా: జూన్ 26 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామం లో గురువారం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల జీవన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు దాసరి సతీష్,సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ హాజరై..మాట్లాడుతూ..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07న గ్రామ గ్రామాన జండా గద్దలు నిర్మించాలిని కోరారు.అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారతదేశంలో సామాజానికి సేవ చేయడం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, మరో పోరాటానికి శ్రీకారం చుట్టబోతున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్, దుమల రాజేష్,మల్యాల పెద్దిరాజాం,కలల లచ్చం,నక్క వంశీ,ఒడ్డెమ్ శ్రవణ్, దగుల యోగేందర్,నక్క విష్ణు,నక్క అభి, చందు, రిషి,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని గ్రామాల్లో బలోపేతం చేద్దాం



**–స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువకులకు అవకాశం ఇద్దాం...**

**–జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు వనపర్తి కోఆర్డినేటర్ – ముకుంద నాయుడు...**

**పెబ్బేరు. జూన్ 26(మన వార్త ప్రతినిధి శివరాజు)**

పెబ్బేరు మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు, వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. పెబ్బేరు మండల కేంద్రంలోని పాతపల్లి గ్రామంలో గురువారం పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులను పంపిణీ చేశారు.జనసేన సైనికులు ప్రమాద రూపంలో గాయపడితే రూ.50 వేలు మరియు ప్రమాదంలో మృతి చెందితే వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలనే లక్ష్యంతో అధినేత పవన్ కళ్యాణ్ సభ్యత్వ నమోదు ప్రారంభించినట్టు చెప్పారు. త్వరలోనే నూతన పట్టణ.మండల కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పోటీలో నిలిచేందుకు పార్టీ యువ నాయకులు తమ స్థానిక పరిధులలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మండల కార్యదర్శి ఎం. రవి కుమార్ మరియు శివ కుమార్, ఉషాన్, చిరంజీవి, హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం




**–ఇందిరమ్మ ఇంటికి పూజ చేసి ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్...**

**పెబ్బేరు.జూన్ 26 (మన వార్త ప్రతినిధి శివరాజు)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన పేదింటి కల సహకారం చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో నేడు పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముఖ్య అతిథిగా హాజరైన పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి హాజరై భూమి పూజ చేసి, ముగ్గు పోసి పనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ షాహినా బేగం,పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్.జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్.మండల సీనియర్ నాయకులు యాపార్ల రాంరెడ్డి,దయాకర్ రెడ్డి,పూరు వెంకట్ రమణ,నరేందర్,సత్యా నారాయణ రెడ్డి,పెబ్బేరు టౌన్ 6వ వార్డ్ ఇంచార్జి సీత రాములు గౌడ్,రాంపురం భగవంతు నాయుడు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు.అమిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి చేసిన మెదక్ ఆర్ డి ఓ రమాదేవి...




**–చిన్న శంకరంపేట...**

**జూన్ 26(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయన్నీ మెదక్ ఆర్ డి ఓ రమాదేవి తనకి చేశారు,ఈనెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన భూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను మెదక్ ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ భూ భారత్ రెవెన్యూ సదస్సులు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని, ఆగస్టు 15వ తేదీ వరకు సమస్యలు అన్నిటిని కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో సర్వే నిర్వహించి సమస్యలన్నిటిని కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్, డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు,

## మెరుగైన వైద్య సేవలను అందించాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**–హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**హనుమకొండ జూన్ 26(మనవార్త ప్రతినిధి):**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం,వ్యాక్సిన్ రూమ్,ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ,ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్ నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలను అందించాలని,వారు చెప్పే ఆరోగ్య సమస్యలను ఓపిగ్గా విని అందుకు తగిన విధంగా వైద్య సేవలను అందించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి,డెమో అధికారి అశోక్ రెడ్డి,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల అనర్థాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి




**– హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**–అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు,విద్యార్థులు...**

**హనుమకొండ జూన్ 26(మనవార్త ప్రతినిధి):**మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజానికి కలిగే అనర్థాలను గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు.గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీస్,తదితర ప్రభుత్వ శాఖల తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సిసి కేడేట్లతో నక్కలగుట్ట నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అదాలత్ సర్కిల్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం మాదకద్రవ్యాల దుర్వినియోగం ఇంతగా లేదన్నారు. సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు,సంస్థలు చెబుతున్నాయని అన్నారు.మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు,విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతుందన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజాభివృద్ధికి ఉపయోగపడే ఒక డాక్టర్, ఇంజనీర్,క్రికెటర్,అధికారులను కోల్పోతామని,అందుకే యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, వారి అలవాట్లను గమనించాలన్నారు.ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు,లక్ష్యాలు తెలుస్తాయని , ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులతోనే సమాజంలో మార్పు కు పునాది వేయగలుగుతామన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఎంతో ముఖ్యమైనది అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వారం రోజులపాటు మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా వివిధ కార్యక్రమాలను విజయవంతంగా వివిధ శాఖల సహకారంతో నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.ఒక్కసారి వాటికి అలవాటు పడితే మహమ్మారిలా మారుతుందన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు.మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, వాటికి దూరంగా ఉంటామని విద్యార్థులు,యువత చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,జిల్లా సంక్షేమ అధికారి జయంతి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,ఇతర శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,విద్యార్థులు,యువత పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలుగా మారొద్దు




**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ జూన్ 26(మనవార్త ప్రతినిధి):**యువత మత్తు పదార్ధాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్,వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద,జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై వుందని.మత్తు పదార్ధాలకు యువత దూరంగా వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని.యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్ధాలు విక్రయించిన,వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్ధాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు.సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.జిడబ్ల్యూఎంసి కమిషనర్మత్తు పదార్ధాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్ధాల జోలికి వెళ్లొద్దన్నారుఅనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని,సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,ఏసీపీలు నర్సింహా రావు,కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి,ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్,శివకుమార్,రంజిత్ కుమార్,కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్,ఆచార్య రవికుమార్,అనిత ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గోశాల నూతన సిబ్బందికి నియామక పత్రాల అందజేత..



**-నేటి నుంచి విధుల్లోకి రావాలని ఆదేశం కోడెల కోసం పచ్చిగడ్డి పెంపకం స్థలాలు పరిశీలిన...**

**-జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి...**

**వేములవాడ , జూన్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన గోశాలలో పనిచేయుట కోసం నియమించిన సిబ్బందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 40 మందికి గాను గురువారం రోజు 38 మంది సిబ్బందికి గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. వారిని శుక్రవారం (నేటి) నుంచి విధులకు హాజరు కావాలని సూచించారు. వేములవాడ పరిధిలోని హన్మక్కపల్లిలో 25 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారు. దానిలో కోడెల కోసం పచ్చిగడ్డి పెంచాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించగా.జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గురువారం హన్మక్కపల్లి, మర్రిపల్లిలో కేటాయించిన స్థలాలను పరిశీలించారు.

# జహీరాబాద్ కమీషనర్ గా సుభాష్ రావు దేశ ముఖ్ మళ్ళీ వచ్చారు



**జహీరాబాద్, జూన్ 26 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ గా సుభాష్ రావు దేశ ముఖ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఉన్న కమీషనర్ పట్టణాభివృద్ధి కి రాజకీయాలకు ధీటుగా నిలబడి చర్యలు తీసుకోవడంలో విఫలం కావడంతో బదిలీ వేటు పడినట్లు తెలిసింది. ఇంతకు ముందు రెండు పర్యాయాలు విధులు నిర్వహించి, పలు కారణాల తో బదిలీపై వెళ్లిన సుభాష్ రావు మళ్ళీ బదిలీపై జహీరాబాద్ కు వచ్చారు.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదల తొలగింపు...



**- నిజాంపేట జూన్ 26... (మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ నుండి బచ్చురాజ్ పల్లి కి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పోడువున ఉన్న ముళ్ల పోదలను గురువారం బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామ నుండి బచ్చురాజు పల్లి కి వెళ్లే వాహనదారులు ప్రయాణికులకు ఈ ముళ్ళ పొదలతో ఇబ్బందులు గురవుతున్నారని జెసిబి సహాయంతో ముళ్ళ పొదలను తొలగించామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు, సత్యం,మహంకాళి నరేష్,గంగూలీ,రామచంద్రం,రాజు,నక్క లింగం, మహంకాళి లింగం, మహేష్, నాగరాజు, నక్క రాజు, దుర్గొల్ల లింగం, దాకోళ్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీవారికి ఘనంగా తిరుప్పావడ సేవ



**-స్వర్ణగిరిశుడి నిత్య కళ్యాణోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో గురువారం రోజు సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నివేదన చేసి కర్పూరమంగళ హారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు నవరత్న , సువర్ణ ఆభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# యువత మత్తు పదార్ధాలకు బానిసలు కావద్దు...




**-నిజాంపేట ఎస్సై రాజేష్...**

**నిజాంపేట జూన్ 26(మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్ధాల నివారణకు విద్యార్థులచే గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్ధాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు.యువత మత్తుకు బానిసై వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గంజాయి,డ్రగ్స్, కొకైన్,డైజోఫాం, లాంటి మత్తు పదార్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్ధాల నివారణకు తోడ్పడాలన్నారు.అనంతరం మత్తు పదార్ధాల నివారణ పై గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, హై స్కూల్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్, ఐసిడిసి లక్ష్మి, ఉపాధ్యాయులు రమేష్,వెంకటస్వామి, శ్రీనివాస్ చారి,వందన,దేవయ్య,ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు రేణుక, దుర్గేశ్వరి, మణెమ్మ, గ్రామస్తులు సిద్ధరామరెడ్డి, నాయిని వెంకటేశం, తిరుపతి గౌడ్,చీకోటి వెంకటేశం, బట్ట మహేష్, తిరుపతి, వినయ్ గౌడ్,నవీన్ గౌడ్, బాగులు గౌడ్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# అశ్లీల వీడియోలను సర్క్యులేట్ చేస్తున్న చిన్నారులపై కేసులయ్యాయి...



**-బాలలపై జరుగు అకృత్యాలను నివారించటానికి కఠిన చర్యలు తీసుకోవాలి...**

**-జిల్లా న్యాయస్థాన సంస్థ కార్యదర్శి వి. మాధవి లత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సంస్థ కార్యదర్శి వి. మాధవి లత బాల సంక్షేమ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ , సభ్యులు శివరాజు , రుద్రమదేవి , ఇస్తారి , జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు , యాదగిరిగుట్ట ఎసిపి శ్రీనివాస్ నాయుడు , డిసిపిఒ కవిత , జిల్లా మానసిక వైద్య అధికారి డాక్టర్ ప్రీతి స్వరూప్ , డిఎంహెచ్ఓ ప్రోగ్రాం అధికారి డా. వీణ , బి.ఆర్.బి కోఆర్డినేటర్ సి. హెచ్. అనంత లక్ష్మిలతో గురువారం రోజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల చిన్నారుల అశ్లీల వీడియో చిత్రాలను సర్క్యులేట్ చేస్తూఉన్న వారిపై కేసులు రిజిస్టర్ అయ్యాయని , ఇది నాగరిక సమాజం సిగ్గుపడే చర్యలని , వీటిని నివారించటానికి జిల్లా వ్యాప్తంగా అనేక అవగాహన కార్యమాలు నిర్వహించాలని , బాలలపై జరుగు అకృత్యాలను నివారించటానికి కఠిన చర్యలు తీసుకోవాలని తెలియచేసి , శాఖ పరంగా కార్యాచరణ రూపొందించటానికి తగిన సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా వైకల్యంతో ఉన్న చిన్నారులను గుర్తించి వారికి సర్టిఫికెట్ లను జారీచేయటానికి , పల్స్ పోలియో క్యాంపులను నిర్వహించటానికి సంబంధిత శాఖలు ప్రతీ గ్రామంలో ఇంటి ఇంటి సర్వే నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యా శాఖ వారు చేసిన సర్వేలో దాదాపుగా 2430 చిన్నారులను వివిధ వైకల్యంతో బాధపడుతున్నట్లు గుర్తించటం జరిగిందని..ఇందులో 1వ క్లాస్ నుండి 12 క్లాస్ వరకు ఉన్నారని , జిల్లా వ్యాప్తంగా 17 భవిత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఒక్కొక్క గ్రామంలో వైకల్యం ఉన్న చిన్నారులకు వైద్య సదుపాయాలు , వైకల్య ధృవీకరణ పత్రాలు అందచేయటం , పల్స్ పోలియో క్యాంపులు నిర్వహించాలని సంబంధిత శాఖలు న్యాయ సేవా సంస్థకు సహకరించాలని తెలిపారు.

# భారత్ చంద్ర కుటుంబానికి 5 వేలతో పాటు నెలకు సరిపడా సరుకులను అందజేసిన కలెక్టర్...



**-మంచి చదువు చదివి నీ కుటుంబానికి పేరు తేవాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని కంకణాల గూడెం ( షెరిగూడం ) భరత్ చంద్ర చారి ఇంటికి వెళ్లిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.ఇచ్చిన మాట ప్రకారం ఇంటికి వెళ్లి 5000/- రూపాయలు మరియు నెలకు సరిపడా సరుకులు భారత్ చంద్ర చారి కుటుంబానికి అందజేసిన కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నువ్వు ఉన్నత చదువులు చదివి నీ కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. నీకు ఎప్పుడు ఏం అవసరం వచ్చిన నాకు చెప్పు అని చెప్పిన కలెక్టర్.ని చదువు విషయంలో ఎలాంటి సహాయం కావాలన్న నేను చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. నువ్వు భవిష్యత్తులో స్థిరపడే వరకు నేను నీకు అండగా ఉంటానని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ మత్తు పదార్థాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ...




**-మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులతో మానవహారం...**

**-యువత చెడు మార్గంలో నడవకుండా తల్లిదండ్రులు చూడాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్య వేక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా భువనగిరి జూనియర్ కాలేజీ నుండి ర్యాలీని ప్రారంభించారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు , కుటుంబంలో మన తల్లిదండ్రులు , మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని , చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. యువత గంజాయి బారిన పడ కుండా ఉండేందుకు విద్యార్థులకి అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువు పై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటుగా మారితే సమాజం భ్రష్టు పట్టి పోతుందని , యువత పెడ ద్రోవన పడుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణు మాట్లాడుతూ నేటి యువత రేపటి భావి భారత పౌరులని , వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని , దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు.అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ మాట్లడుతూ డ్రగ్స్ తోపాటు , గుట్కా , గంజాయి , మాదక ద్రవ్యాలు , సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని , చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని , ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం , క్రమశిక్షణ చాలా ఆకీలకమని , వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని , వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి , డిప్యూటీ డీఎంఎండ్ ఎచ్ ఓ శిల్పిణి , మున్సిపల్ కమీషనర్ , ఏసీపి శ్రీనివాస్ నాయుడు , సిడిపిఓలు , జిల్లా సంక్షేమ అధికారి సిబ్బంది , అంగన్వాడి టీచర్స్ విద్యార్థులు. పాల్గొన్నారు.

## డ్రగ్స్ అంతంతో భవిష్యత్తుకు బంగారు బాట వేద్దాం



**-జహీరాబాద్ డివిజన్ పోలీస్...**

**జహీరాబాద్, జూన్ 26 (మన వార్త):** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ వారోత్సవాల సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో భారీ శోభాయాత్ర నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో డిఎస్పీ సైదా నాయక్ ఆధ్వర్యంలో, పట్టణ వలయాధికారి శివలింగం, గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు, పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ ల పర్యవేక్షణలో పట్టణంలోని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ నుండి జాతీయ రహదారి 65 గుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం వరకు 2 వేల మంది ఆయా విద్యాసంస్థల విద్యార్థులచే శోభాయాత్ర నిర్వహించారు. సబ్ కోర్టు న్యాయమూర్తి కవితదేవి, జెఏసిఎం న్యాయమూర్తి ఖలీల్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం పై తలెత్తే అవరోధాల పట్ల అవగాహన కల్పించారు. యువత దేశానికి దిక్సూచిగా ఎదగాలని, యువత పెడదారిన పడితే దేశం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత విద్యలు అభ్యసించి దేశ భవిష్యత్తును ప్రపంచానికి ఎలుగెత్తి చాటాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ మహమ్మారి మానవ జీవితాన్ని సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. జహీరాబాద్ డివిజన్ ఎస్ఐ లు, ఏ ఎస్ఐ లు, కానిస్టేబుల్ లు, హెూమ్ గార్డు లు, ప్రైవేటు విద్యాసంస్థలు, తదితరులు కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్....




**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గురువారం రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని తుక్కాపురం , కూరేళ్ళ , పుల్లాయిగూడెం , కప్రాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు అలాగే వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. రాఘవాపురం , దుప్పల్లి , నర్సాపురం , లింగరాజు పల్లి గ్రామంలో బీటీ రోడ్ల నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమీ పూజలు నిర్వహించారు. అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే దుప్పలి ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ క్లాస్ రూమ్ పరిశీలించారు. ప్రహరీ గోడ నిర్మాణం తోపాటు , విద్యార్థులు కోరిన మేరకు నూతన వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ఆయిలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , అధికారులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ...




**శంకరపట్నం:జూన్26 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం కరీంనగర్ జోనల్ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కేశవపట్నం మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న మెహెక్ ప్రథమ బహుమతి,సెకండీయర్ చదువుతున్న నికిత మూడో బహుమతి సాధించడం గర్వకారనమని కళాశాల ప్రిన్సిపల్ వుట్కూరి సరిత పేర్కొన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి, సీపీ గౌస్ అలాం మరియు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలి యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్...




**-చిన్న శంకరంపేట...**

**జూన్ 26 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలనీ కనీస వసతులు లేని ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని యుఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు, పాఠశాలలు ప్రారంభమైన ప్రైవేట్ పాఠశాలల వైపు మండల విద్యాధికారి కనీసం కన్నెత్తి కూడా చూడలేదు, పాఠశాలలో పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలనీ,ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకుండా ఇష్ట రాజ్యాంగ ప్రైవేట్ స్కూళ్ళు నడుస్తున్నాయని ఆయన మండిపడ్డారు. డొనేషన్, అడ్మిషన్ యూనిఫామ్, నోట్ బుక్స్ ఇతర కారణాలతోటి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఫీజుల లిస్టు స్కూల్ ఆవరణలో లేకుండానే ఇష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫిట్నెస్ లేని బస్సులను అధికారులు సీజ్ చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క వస్తువులపై తమ స్కూల్ పేరు వాడుతూ ఒక వ్యాపారంగా తీసుకొస్తున్నారని పరిమిషన్ లేకుండా స్కూల్ నోట్ బుక్స్ అమ్ముతున్న ప్రైవేట్ స్కూళ్ళ పై మండల విద్య అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మత్తు పదార్థాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత...




**-ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి...**

**-చేగుంట జూన్ 26...**

**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి చేగుంట బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిపిస్తూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసలు అయితే తమ జీవితాలు చిన్నాభిన్నమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, చేగుంట ఏఎస్ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రఘుపతి,చల్లా లక్ష్మణ్, రావుల వెంకటేష్, సురేందర్, శారద, , కానిస్టేబుల్లు షరీఫ్, రవీందర్ గౌడ్, నాయుడు, శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు, రేణుక, పద్మ, సుగుణ, స్వర్ణ లత, శ్రీవాణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే..



**-పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదు...**

**-లి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి...**

**హుజూరాబాద్, జూన్ 26( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ పట్టణ కేంద్రంలో విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తూ పాఠశాలల ఆవరణలో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల ఆవరణలో పాఠ్యపుస్తకాలు భౌతిక దాడులకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలు మితిమీరుతున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలల యాజమాన్యం మరియు విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోకపోతే అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు టేకుల శ్రావణ్, కొలుగూరి సూర్యకిరణ్ ,పర్లపల్లి నాగరాజు, కర్ర శ్రీధర్ రెడ్డి, పంజాల రేవంత్, గండు ప్రశాంత్ యాదవ్, ఆలేటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను రీసైకిల్ చేసి వస్తువులను తయారు చేయడం భేష్..




**-లి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, జూన్ 26( మన వార్త ప్రతినిధి):**

చెత్త చెత్త కాదు.. చెత్తను రెడ్యూస్ చేయండి.. అంటూ మున్సిపల్ వాహనాలలో ప్రజలకు తెలిసేలా చెప్పడంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆది గమనించి చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో గురువారం మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ చెత్తను ప్రజలు ఆరుబయట వేయకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, కానీ నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెత్తను ఏ విధంగా వాడుకోవచ్చో చేసి చూపించారన్నారు. మార్పు మన నుండి మొదలు కావాలని, ఆ మార్పు అభివృద్ధి ముందుడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుమారు 45 మంది విద్యార్థులు చెత్తతో వస్తువులను తయారు చేయగా మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులలో ముగ్గురికి బ్యాగులు బహూకరించగా, మిగిలిన వారికి పెన్నులను బహుకరించారు. ఈ మార్పు మనందరిలో రావాలని, చెత్తను రెడ్యూస్ , రియూజ్ , రీసైకిల్, చేయవచ్చని ఆయన సందర్భంగా తెలిపారు. పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటికి వచ్చే వాహనాలకు అందించాలని తెలిపడం జరిగింది. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో చెత్తను రోడ్లపై వేసిన ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి అక్కడ గార్బేజ్ వల్లభాయి పాయింట్ గా ఏర్పాటు చేసి ముగ్గులు వేసి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్ , శ్రీనివాస్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆగ్రహం

**శంకరపట్నం:జూన్26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
పోలీసుల తీరుపై మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.మానకొండూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన మహిళలు చేపట్టిన ధర్నాకు పోలీసులు అడ్డుచెప్పడం, ఆందోళనకారులను లాక్కెళ్లి వ్యాన్లలో ఎక్కించడంపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి పోలీసుల నిర్వాహకాన్ని డీజీపీ దృష్టికి తీసుకు వెళ్లారు.అంతేకాకుండా ఈ విషయంలో ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ..



**జమ్మికుంట జూన్ 26( మన వార్త ప్రతినిధి ):**
జమ్మికుంట మండల పరిధిలోని బిజిగిరిషరీఫ్ గ్రామంలో కాంగ్రెస్ యువజన నాయకుడు జగన్ తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు పరామర్శించారు,అనంతరం పెద్దంపల్లి గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు ఎడ్ల రాజు అత్తమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రైతు ను రారాజు గా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**గంభీరావుపేట. జూన్ 26 మన వార్త ప్రతినిధి**
గంబీరావుపేట మండలంలింగన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పంట పెట్టుబడి సహాయంలో బాగంగా రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షిరాభిశేఖం చేసి స్వీట్లు పంచుకుని రైతు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు, ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి హాజరైనారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం రైతులు పండించె ప్రతి గుంటకు రైతు భరోసా కల్పించారు రైతు భరోసా కింద ఎకరాకు 12వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వారన్నారు, రైతుల జీవితాల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు,గత ప్రభుత్వ హాయంలో గుట్టలకు చెట్లకు వెంచర్లకు రోడ్లకు రైతు భరోసా గా ఇచ్చి తెలంగాణ సంపదను లూటీ చేసి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నాశనం చేసి , కెసిఆర్ కుటుంబ సభ్యులు మాత్రం అందినకాడికి దోచుకుని కుభేరులుగా ఎదిగారన్నారు, తొమ్మిది రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా గా నిధులు విడుదల చేసిన ఘనమైన చెరిత్ర కాంగ్రెస్ కే దక్కుతుందని ఆయన అన్నారు, రైతుల సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల దీవెనలు ఎప్పుడూ ఉండాలని వారు కోరారు,రాబోయే ఎన్నికల్లో కుటిల రాజకీయ పార్టీల వారికి తగిన గుణపాఠం చెబుతూ, అనుక్షణం తెలంగాణ రాష్ట్ర ప్రయేజనాల కోసం పరితపించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశిర్వదించాలని వారు కొరారు,ఇ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు యువ నాయకులు బీసీ ఎస్సీ మైనార్టీల అద్యక్షులు యువ నాయకులు పార్టీ ఉన్నత అధికారులు పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ పెద్దలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు, రైతులు మహిళలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పై ఏసీబీ మెరుపు దాడి...



**-కల్వకుర్తి. జూన్ 26 మన వార్త ప్రతినిధి...**
**-10,000 లంచం తీసుకుంటూ దొరికిన కల్వకుర్తి రెండవ ఎస్సై రామ్ చందర్ జి...**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణం లోని పోలీస్ స్టేషన్ పై ఒక్కసారిగా ఏసీబీ దాడి10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కల్వకుర్తి రెండవ ఎస్సై రాంచందర్ జీ.భూ వివాద సమస్యలు స్టేషన్ బెల్ మంజూరు చేయడానికి 10వేలు లంచం తీసుకుంటూ ఏసిబీ అధికారులకు చిక్కాడు. పూర్తి వివరాలకు వెళ్తే గుండూరు గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య భూ వివాదం కేసులో గొడవకు సంబంధించి స్టేషన్ బెయిలు కోసం వెంకటయ్యను కల్వకుర్తి రెండవ ఎస్సై రామ్ చందర్ జి 10 వేలు లంచం డిమాండు చేయగా ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు.ఏసీబీ అధికారులు చెప్పిన విధంగాఈరోజు సాయంత్రం రంగు పూసిన నోట్లు 10 వేలు ఎస్సైకి ఇవ్వగా జేబులోంచి తీయించి పరీక్షించగా రంగుపూసిన నోట్లు అని నిర్ధారించుకుని కల్వకుర్తి రెండవ ఎస్ ఐ రాంచందర్ జి ని అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలియజేశారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే మమ్మల్ని సంప్రదించాలని డీఎస్పీ కోరారు.సంప్రదించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.పై కేసు విషయంలో విచారణ చేసి కోర్టులో శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## యువకుడు ఆత్మహత్య...



**జమ్మికుంట, జూన్ 26( మన వార్త ప్రతినిధి):**
ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ అఖిలేష్ (22) అనే బిటెక్ విద్యార్థి బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టి అప్పులు చేసి మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.మృతినితల్లితండ్రుల వివరాల ప్రకారం అఖిలేష్ బిటెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నాడు, కాలేజ్ కి సరిగా వెళ్లకుండా జల్సాలకు అలువాటుపడి గతం లో తన స్నేహితుల దగ్గర ఇష్టం వచ్చినట్లు డబ్బులు తీసుకున్నాడు అవి వారే తీర్చారని, కాగా మళ్లీ వారి మాట వినకుండా అలాగే స్నేహితుల దగ్గర అప్పులు చేసి లోన్ ఆప్స్ లో డబ్బులు పెట్టీ మోసపోయి,అవి తీర్చడానికి మార్గం లేక వారిని డబ్బులు అడగలేక మనోవేదనకు గురైగురువారం ఉదయం ఇంట్లోని దూలానికి చిరతో ఉరి వేసుకొని మరణించినాడని తన తండ్రి గుత్తికొండ రాజయ్య ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు.

## భూ సేకరణ, పరిహారం చెల్లింపు, వాటి పురోగతిపై కలెక్టర్ సమీక్ష



**హనుమకొండ జూన్ 26(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు,గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలో చేపట్టిన భూ సేకరణ,సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపులు,వాటి పురోగతి పై జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జాతీయ రహదారి నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ, ఇప్పటివరకు ఎంత పరిహారం పెండింగ్ లో ఉంది, ఇప్పటి వరకూ ఎంతమంది రైతులకు పరిహారం అందించారు. భూ సేకరణ,పరిహారం చెల్లింపుల పురోగతి గురించి జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారి,ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని,రైతులకు పరిహారం అందించాలన్నారు.భూభారతి దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష జిల్లాలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్ చేసిన దరఖాస్తులు,ఎన్ని నోటీసులు ఇచ్చారనే అంశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆర్డీవోలు,తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించి వాటి పరిష్కారానికి సంబంధించిన తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, హనుమకొండ,పరకాల ఆర్డీవో లు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, జాతీయ రహదారుల శాఖ అధికారులు,గౌరవెల్లి ప్రాజెక్ట్ అధికారులు,తహసీల్దార్లు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి...



**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్..**
**రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 26 (మన వార్త ప్రతినిధి):**
ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్ నారాయణ పాఠశాల బుక్స్,యూనిఫామ్స్ సీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కుర్ర రాకేష్,మంద అనిల్ కుమార్ తెలిపారు.మూడు రోజుల క్రితం డీఈఓ వారు నారాయణ పాఠశాలకు నోటీస్ పంపించిన కూడా యాజమాన్యాలు పట్టించుకోకుండా విద్య శాఖ అధికారులు మాటలు పట్టించుకోకుండా విచ్చలవిడిగా అనుమతులు లేకుండా లక్షలది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారం చేస్తూ విద్య నగర్ ప్రవేట్ బిల్డింగ్ లో పుస్తకాలు,యూనిఫాంలు అమ్ముతున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు అనుమతి లేని నారాయణ అధికారులు వెంటనే గుర్తించి వాటి పేర్లు బహిర్గతం చేయాలని,నారాయణ పాఠశాలకు సంబంధించిన ప్రవేట్ బిల్డింగ్ వస్తువులను కూడా అమ్ముతూ విద్యను వ్యాపారంగా నారాయణ విద్యాసంస్థలు మార్చాయన్నారు.విద్య శాఖ అధికారి వచ్చి పుస్తకాలను,యూనిఫార్మ్ సీజ్ చెయ్యటం జరిగింది.నారాయణ విద్యాసంస్థలు ఎక్కడ కూడా నిబంధనలు పాటించడం లేదని ఫీజులు నియంత్రణ చట్టం అమలు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.అధికారులు నారాయణ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారుల కార్యాలయాలు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ పాల్గొన్నారు.

### కొర్విపల్లి ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ చేసిన బిఆర్ఎస్ యువ నాయకులు బైండ్ల రాజ్ కుమార్...



**-చిన్నశంకరంపేట...**
**జూన్26(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని కోర్విపల్లి ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బైండ్ల రాజకుమార్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, సమాజంలో గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని వారన్నారు, ఇలాంటి కార్యక్రమం ఎంచుకున్నందుకు రాజ్ కుమార్ ను అభినందించారు, యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి అని ఆయన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు రాజ్ కుమార్, ఎస్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు నునావత్ లాలునాయక్, ముక్కిరే బాలమల్లు కాంగ్రెస్ నాయకులు ఉదయ్, నర్సింలు, రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి



**– ప్రతీ దుకాణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలి.**
**– బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.**
**దేవరకద్ర ప్రతినిధి,జూన్26(మన వార్త జి.రవికుమార్)**
నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వనపర్తిని నకిలీ విత్తన రహిత జిల్లాగా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.రైతుల ప్రయోజనాలను కాపాడటమే పరమావధిగా అధికారులు అంకితభావంతో కృషి చేయాలన్నారు.వానాకాలం పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కోరారు. నకిలీ,నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మార్కెట్లలోకి అమ్మకానికి వచ్చిన అన్ని రకాల విత్తనాలను నిరోధించాలని కోరారు.ఇతర ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని,నకిలీ విత్తనాల తయారీదారులు, విక్రేతలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గడువు ముగిసిన విత్తనాలను,లైసెన్స్ లేకుండా విక్రయించే వాటిని,ఒక ప్రాంతంలో లైసెన్స్ కలిగి ఉండి వేరేచోట విక్రయాలు జరిపితే..వారిపైనా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ దుకాణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలని,ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తన విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. నకిలీ,నిషేధిత విత్తనాల విక్రయం, నిషేధిత విత్తనాల నిల్వ,సరఫరా కేంద్రాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని,నకిలీ విత్తనాల కేసులతో సంబంధం ఉన్న పాత నేరస్థులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్,జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్,ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు,చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు నిబంధనలువిధిగాపాటించాలి డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్. జూన్ 26 మన వార్తా ప్రతినిధి**
ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్. పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతీ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బోర్డు సభ్యులుతప్పనిసరిగానెలవారిసమావేశాలునిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలనిసూచించారు. భద్రతా, ఆరోగ్య పరిశుభ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు, ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాం విక్రయించవద్దని డిఇఓ స్పష్టం చేశారు. స్కూల్ బస్సులు భద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సులో విద్యార్థుల పూర్తిరక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలోభాగం చేయాలన్నారు. పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని, ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల చదువు, ఫీజులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

# యువత తోనే దేశభవిష్యత్తు...




**-కల్వకుర్తి. జూన్ 26. మన వార్త ప్రతినిది..,**
**మరకద్రవ్యాల వలన జీవితాలు నాశనంకల్వకుర్తి అబ్కారీ సీఐ వెంకట్ రెడ్డి**
కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో స్థానిక జై ప్రకాశ్ నగర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు ఇంటర్ కళాశాల లో అంతర్జాతీయ మత్తు పదార్థాల నిషేధదినోత్సవంనిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్, మద్యం వల్ల కలిగే నష్టల పై అవగహనసదస్సునిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత చిన్న వయస్సు లోనే మత్తు పదార్థాలు,మద్యానికి బానిసయ్యి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అని అలాకాకుండా చదువు పై ద్యాస పెట్టి ముందుకు సాగాలి అని కోరారు. అలాగే డ్రగ్స్ వాడకం పట్ల చట్ట రీత్యా నేరం అని అందుకు జైలు శిక్షలు పడాల్సి ఉంటుంది అని విద్యార్థులకుచెప్పారు. అనంతరం విద్యార్థుల చేత మత్తుపదార్థాలకు దూరం ఉంటాము అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలోఅబ్కారీ ఎస్.ఐ వివేక్ సేవా బృందం ఆధ్యక్షుడు శివ కుమార్,కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య,వైస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ ,సేవా బృందం సభ్యులు హర్షిత్, లక్ష్మి నరసింహ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొంచివున్న ప్రమాదం..



**- కార్యాలయం ఆవరణలో ప్రైవేట్ వాహనాల పార్కింగ్...**
**జమ్మికుంట, జూన్ 26( మన వార్త ప్రతినిధి):**
పట్టణంలోని ఎంఇఓ కార్యాలయం ప్రక్కన సంపు పై కప్పు కొన్నిరోజులుగా తెరచేవుంది. అదికాస్తా తుప్పుపట్టివుంది. ప్రక్కనే ప్రైమరీ పాఠశాల వుండటంతో ప్రమాదం పొంచిఉంది. విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆటలు ఆడుకుంటారు. జరగరానిది ఏదైనా జరిగితే ఎవ్వరు బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటు మండ విద్యాధికారికి గాను అటు మున్సిపల్ అధికారులకు గాని కనిపించకపోవడం సోహనీయం స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఎం ఇఓ కార్యాలయం చుట్టూ చెట్లు పెరిగి చిత్తడిగా తయారైంది. కిటకాలు పాఠశాలలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోక ముందే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని స్థానికులు ,విద్యార్థులు కోరుతున్నారు. ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారు, ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా. ఎం ఇఓ కార్యాలయం ఆవరణలో అంబులెన్సు లు, కార్లు పార్కింగ్ చేస్తూ పార్కింగ్ కు అడ్డాగా మారుతోంది అని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారి పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు.

## మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో15 విడత సామాజిక తనిఖీ..




**కొల్చారం జూన్ 26 ( మన వార్త ప్రతినిధి)**
బుధవారం ఎంపీడీఓ రఫీక్ ఉన్నీసా అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మందళంలోని 21 గ్రామపంచాయతీల్లో 2024 జూన్ నుండి 2025 జూన్ వరకు పంచాయతీరాజ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్,అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం చదివి వినిపించారు. మండలంలో ఏడాదిలో పై శాఖల ద్వారా రూ.4 కోట్ల 65 లక్షల పనులు జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. పనులు జరిగే సమయంలో క్షేత్ర సహాయకులు మాస్టర్స్ లో దిద్దుబాటు చర్యలు చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీడీ పేర్కొన్నారు. ఇందుకుగాను రూ.3వేల 322లు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. మస్టర్స్ లో దిద్దుపాటి చర్యలు ఉండద్దని క్షేత్ర సహాయకులకు సూచించారు. నిర్దేశించిన పనుల్లో సమర్థవంతంగా నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణవేణి,ఏపీఓ మహిపాల్ రెడ్డి,మండల స్థాయి ఉపాధి హామీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన నల్లమల్ల ముద్దుబిడ్డ టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట.జూన్ 26 మన వార్తా ప్రతినిధి**
అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూరు మండలం గట్టుతుమెన్ గ్రామంలోఇందిరమ్మఇండ్లలబ్ధిదారులకు, అర్హులైన వారికి భూమి పూజ చేయడం జరిగింది,గత పది సంవత్సరాల నుంచి ఏ గ్రామాలలో కూడా ఇండ్లు రాలేదు, ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే దృడ సంకల్పం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులకి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీకాంత్, మండల అభివృద్ధి అధికారి జెట్టి రాఘవులు, హౌసింగ్ ఏఈ నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఓ బి సి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గిరి వర్ధన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్,సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మోహన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు మాశన్న,తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు (మైలారం), ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్,మధు గౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తగురం మహేష్,ప్రశాంత్,గణేశ్ , శ్రీనివాసులు, పత్రికా విలేకరులు,లబ్ధిదారులు , నాయకులు కార్యకర్తలు మొదలగున వారు పాల్గొన్నారు.

## శివ సాయి ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే గురు పౌర్ణమి వేడుకలు, 12వ వార్షికోత్సవం విజయవంతం చేయగలరు



**వేములవాడ జూన్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
**బోయిన్పల్లి:** జూలై 10వ తారీఖున బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి లో ని సాయిబాబా గుడిలో జరిగే గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా శివ సాయి ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ వేడుకల్ని విజయవంతం చేయగలరని ఆలయ నిర్మాణ కమిటీ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో భాగంగా వాల్ పోస్టర్, కరపత్రాలను విడుదల చేయడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప కు పాత్రులు కాగలరని శివ సాయి ఆల నిర్మాణ కమిటీ తెలియజేసింది ఈ వార్షికోత్సవ వేడుకలకి శ్రీ శ్రీ శ్రీ గురు గంగాధర నందగిరి స్వామి, శ్రీమతి అనసూయ మాత, శ్రీ రామ నందగిరి స్వామి, వారు హాజరవుతున్నారని శ్రీ గురుదేవ దాసు తెలియజేశారు కావున భక్తులు పెద్ద ఎత్తున వచ్చి వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని ఆలయ గురూజీ శ్రీ శ్రీ శ్రీ గురుదేవదాసు స్వామి తెలియజేశారు

# విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు ఎస్ఐ గౌస్....




**కొల్చారం జూన్ 26 ( మన వార్త ప్రతినిధి)**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో గురువారం కొల్చారం గ్రామంలో స్థానిక రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. సేవ్ టు లైఫ్ మత్తు పదార్థాలను సేవించడం ఆరోగ్యానికి హానికరం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు అనంతరం కొల్చారం లోని బస్టాండ్ వద్ద మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి పై విద్యార్థులచే మానవహారం చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని మత్తు కోసం నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దనివిద్యార్థులకు మాదకద్రవ్యాలపై, వాటి వాడకం వల్ల జరిగే నష్టాలపై అలాగే జరిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం జరిగింది మరియు విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞను చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీరాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేడు 27న హైదరాబాదులో జరిగే ధర్నాను విజయవంతం చేయండి




**-టి పి టి ఎఫ్ నాయకుల పిలుపు....**
**కొల్చారం జూన్ 26 (మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేడు శుక్రవారం 27న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి అన్నారు. గురువారంఈ సందర్భంగా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూఉపాధ్యాయులకు , విద్యాభిమానులకు విద్యార్థులకు పిలుపు నిచ్చామన్నారు. ఉపాధ్యాయ భవన్ మెదక్ లో ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించామని అనంతరం ఉపాధ్యాయులనే పర్యవేక్షణ బాధ్యత అప్పగించే విధానాన్ని పునరాలోచించి డీఈఓ, డిప్యూటీ డీఈఓ , మండల విద్యాధికారులను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని, డిప్యూటెషన్లను రద్దుచేసి అవసరమైన ఉపాధ్యాయులను నియామకం చేయాలని, విద్యా ప్రైవేటీకరణను, కార్పోరేటీకరణను పెంచే, విద్యపై రాష్ట్ర ప్రభుత్వ స్వతంత్రతను తగ్గించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయరాదని, పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే విధానాన్ని మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 నిధులు విద్యకు కేటాయించాలని, రాష్ట్రంలో విదేశీ మరియు ప్రైవేటువిశ్వవిద్యాలయాలను అనుమతించకూడదని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తెచ్చిన 25 జీవో నిబంధనలను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ సెమీరెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని, నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగంలో ఉన్న 30 వేల పాఠశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి అందుకు సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను ను నిర్వహిస్తున్నామన్నారుఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, సీనియర్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్లు సంగీత, జిల్లా కార్యదర్శి సురేంద్ర, తదితరులు ఉన్నారు.

# ఎనగండ్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం



**-జిల్లా అధ్యక్షులు మాల్దాన్ మల్లేష్ గౌడ్...**
**కొల్చారం జూన్ 26 (మన వార్త ప్రతినిధి)**
కొల్చారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో గురువారం శక్తి కేంద్ర ఇంచార్జ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రచ్చబండ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఎనగండ్ల గ్రామంలోని గ్రామ ప్రజలు, పెద్దలతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై ఎల్ఈడి వీధి లైట్లు, స్మశాన వాటికలు, డంపింగ్ యాడ్ సీసీ రోడ్లు గ్రామాలలో స్వచ్ఛభారత్ ఉచిత రేషన్ బియ్యం ఇలా ఎన్నో కార్యక్రమాలు గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక పథకాలు తీసుకురావడం జరిగింది అని గ్రామస్తులకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు ఘనపూర్ హరీష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు వెంకట్ యాదవ్, బిజెపి మండల కార్యదర్శి నాగరాజు, మాజీ ఉపాధ్యక్షులు పుట్టి ప్రకాష్, మండల సీనియర్ నాయకులు నగేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఒగ్గు మహేష్ యాదవ్,కొరబోయిన బోయిన సత్యనారాయణ ముదిరాజ్, ఎనగండ్ల బూత్ అధ్యక్షులు మంగలి లింగం నాయి, విట్టల్, గురుకుల భాగయ్య ,దేశ బోయిన దాస్, చాకలి మల్లేష్ హనుమంతు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డు తొలగించారు మురికి నీరు తరలించారు




**-ప్రజలకు తొలగిన ఇబ్బంది...**
**జగిత్యాల జిల్లా: జూన్ 26 మన వార్త ప్రతినిధి (తోవీటి వెంకటస్వామి)**
జగిత్యాల కొత్త బస్టాండ్ వేదికగా దూరప్రాంతాలకు వెళ్లే ప్రజలకు షార్ట్ కట్ గా మారిన పార్క్ పక్క గల్లీ లో ఇటీవలి కాలంగా రోడ్డుపై బురద నీరు చేరి ఇబ్బందులు ఎదురుకాగా సమస్య పరిష్కారం కోసం గురువారం మున్సిపల్ శానిటరీ అధికారులు రంగంలోకి దిగారు. సమస్య కేంద్రంగా పరిష్కారం మార్గం కోసం వెతికిన మున్సిపల్ శానిటరీ అధికారులకు అక్కడి దుకాణ దారులు తమ షాప్ ల ముందు మురికి కాలువలపై స్లాబు లు కట్టడంతో రోడ్డుపై నీరు నిలిచి బాటసారులకు, వాహన ఇబ్బందులు ఎదుఔతున్నాయని గుర్తించారు. వెంటనే జెసిబితో ఏ స్లాబ్ లను కూల్చి వేసి మురికినీరు డ్రైనేజీ లోకి చేరేందుకు మార్గం చేశారు. ఆ దారి గుండా పోతున్న ప్రయాణికులు మున్సిపల్ అధికారులు తమ సమస్యకు పరిష్కారం చూపారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్ పెక్టర్ లు మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ తోపాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.